# మనం
## ఖమ్మం
### భద్రాద్రి కొత్తగూడెం - మహబూబాబాద్

మంగళవారం | 18 | జూలై | 2023 | పేజీలు : 6




## రాహుల్‌పై కేటీఆర్
# వ్యాఖ్యలకు ఖండన

### సీఎల్పీ నేత భట్టి విక్రమార్క

**ఎర్రుపాలెం, జూలై 17 (మనం న్యూస్):** రాష్ట్ర మంత్రి కేటీఆర్ సభ్యత, సంస్కారం మర్చిపోయి సంస్కారహీనుడిగా జాతీయ నాయకుడు రాహుల్ గాంధీ పై అనుచిత వ్యాఖ్యలు చేశారని, వాటిని ఖండిస్తున్నానని సిఎల్‌పి నేత మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు. ఈ దేశానికి ప్రధానమంత్రిగా, కేంద్ర మంత్రిగా అయ్యేటువంటి అవకాశం ఉన్న ఆ పదవులను త్యాగం చేసిన గొప్ప మనిషి రాహుల్ గాంధీ అని, కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు పాదయాత్ర చేసి ఈ దేశం సమైక్యంగా ఉండాలని, జాతి విచ్ఛిన్నం కాకూడదని, ఆర్థికంగా, మతపరంగా విభజనతో దేశం రెండు భారతదేశలుగా ఉండకూడదని భారత్ జోడో యాత్ర నిర్వహించారని తెలిపారు. ప్రజలు పడుతున్న బాధలను నేరుగా తెలుసుకున్నారని, పచ్చకామెర్లు ఉన్నవాళ్ళకు దేశం పచ్చగా కనబడినట్టు ఎప్పుడూ పబ్బులు, క్లబ్బుల గురించి ఆలోచన చేసే కేటీఆర్ కి వరి నాట్లు వేసే పంట పొలాలు పబ్బు లాగానే కనబడుతున్నాయా? ప్రశ్నించారు. రాహుల్ గాంధీ మెకానిక్ ల తో మాట్లాడేది క్లబ్బు లాగా కనిపిస్తున్నదా?. దీనిని బట్టి కేటీఆర్ ఏ ప్రపంచంలో బతుకుతున్నాడో అర్థమవుతుందన్నారు. ప్రజా జీవితంలో ఉన్న వ్యక్తులు ఇలా మాట్లాడటం వారి మానసిక స్థితిని తెలుపుతుందన్నారు.

రాష్ట్రంతో పాటు హైదరాబాద్ నగరంలో బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పబ్బు, క్లబ్, డ్రగ్స్ విపరీతంగా పెరిగిపోయాయన్నారు. పబ్బు, క్లబ్బు, డ్రగ్స్ నిర్వహణ వెనుక ఎవరున్నారో.. చాలా సంఘటనలు వెలుగులోకి వచ్చి చర్చ జరిగిన విషయం అందరికీ తెలిసిందేనన్నారు. ప్రజా సమస్యల కోసం నిత్యం పరితపిస్తున్న రాహుల్ ఆలోచనలను గమనిస్తే నాయకుడు ఎలా ఉండాలో అర్థం అవుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఇచ్చినటువంటి రాహుల్ గాంధీ దేశంలో పేదలు, రైతులు, కార్మికులు బాగుపడాలని తపిస్తున్న నాయకుడని, అవినీతిలో కూరుకుపోయి అనేక కేసులు ఎదుర్కొంటూ ఢిల్లీకి వెళ్లి అమీత్ షాను కలిసి సెటిల్మెంట్ చేసుకున్న నాయకుడు కాదని తెలిపారు. ఈ దేశానికి హరిత విప్లవం, శ్వేత విప్లవం, కంప్యూటర్ రెవల్యూషన్ తీసుకువచ్చిన కుటుంబానికి చెందిన గొప్ప వ్యక్తి రాహుల్ గాంధీ గురించి కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకొని క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

# లైసెన్స్ కలిగి ఉండటం ప్రతి పౌరుడి హక్కు..

### సెప్టెంబర్ 23 వరకు లైసెన్స్ మేళా
### నేటి వరకు మొత్తం 795 మందికి లైసెన్స్
### ఎల్ఎల్ఆర్‌లను పంపిణి చేసిన మంత్రి పువ్వాడ అజయ్ కుమార్

**ఖమ్మం, జూలై 17(మనం బ్యూరో) :** డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండటం ప్రతి పౌరుడి హక్కు అని, 18ఏళ్లు నిండిన ప్రతి పౌరుడు విధిగా లైసెన్స్ తీసుకోవాలని రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. వీడియోస్‌కాలనీ క్యాంపు కార్యాలయంలో పువ్వాడ ఫౌండేషన్ అధ్వర్యంలో విజయవంతంగా కొనసాగుతున్న ఉచిత లైసెన్సు లో మంత్రి పువ్వాడ పాల్గొని మాట్లాడారు. ఆన్లైన్ చేసుకున్న వారికి సోమవారం లెర్నింగ్ లైసెన్స్(ఎల్ఎల్ఆర్) ధృవ పత్రాలను సోమవారం మంత్రి స్వయంగా పంపిణి చేశారు. నేడు 170 మంది ఎల్ఎల్ఆర్ కు దరఖాస్తు చేసుకోగా, 347 మందికి మంత్రి పువ్వాడ ఎల్ఎల్ఆర్ పత్రలను పంపిణి చేశారు. కాగా నేటి వరకు మొత్తం 795 మంది ఎల్ఎల్ఆర్ లైసెన్స్ పొందడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతి పౌరుడు



తప్పనిసరిగా కలిగి ఉండాల్సింది డ్రైవింగ్ లైసెన్స్ అని పేర్కొన్నారు. ముఖ్యంగా యువత ఎక్కువ శాతం వాహనాలు నడుపుతున్నారు.. ప్రమాద రహితంగా వాహనాలు నడపాలని సూచించారు.ఇటీవలే కాలంలో ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని, 6లో..



# రైతు వ్యతిరేక పార్టీ కాంగ్రెస్

### కెసిఆర్ పాలనలో తెలంగాణ రాష్ట్రం సుభిక్షం
### మండలంలో అభివృద్ధి పనులను సందర్శించిన ఎమ్మెల్యే రేగా

**ఆళ్లపల్లి జూలై 17 (మనం న్యూస్) :** రైతు వ్యతిరేక పార్టీ కాంగ్రెస్ అని పినపాక ఎంఎల్ఏ, ప్రభుత్వ విప్ రేగా కాంతారావు పేర్కొన్నారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో అన్నదాతలతో సమావేశానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు రేగ కాంతారావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రైతుల పంటకు విద్యుత్ లేక ఇబ్బందులు గురికాకూడదనే ఉద్దేశంతో సీఎం కేసీఆర్ కోట్ల రూపాయల ఖర్చు చేసి రైతులకు ఉచిత విద్యుత్ అందజేయడం వల్ల రాష్ట్రంలోని రైతులంతా సుభిక్షంగా ఉన్నారని అది చూసి కాంగ్రెస్ పార్టీ నాయకులు తట్టుకోలేక ఇష్టానుసారంగా మాట్లాడడం సరైన పద్ధతి కాదని అన్నారు. కాంగ్రెస్ పాలనలో కరెంటు లేక రైతులు వ్యవసాయాన్ని వదిలిపెట్టి వలసలు వెళ్లేవారని, ప్రస్తుతం బి ఆర్ ఎస్ ప్రభుత్వం రైతులకు పూర్తిస్థాయిలో ఉచిత విద్యుత్ సరఫరా పెట్టి పెట్టుబడి సాయం అందిస్తూ ఉండడంతో రైతులు తిరిగి స్వగ్రామాలకు వచ్చి వ్యవసాయం చేసుకుంటున్నారని అన్నారు. రైతుబంధు రైతు బీమా పథకాలు అందిస్తున్నటువంటి బిఆర్ఎస్ ప్రభుత్వాన్నికి హ్యాట్రిక్ విజయంను అందించాలని ఈ సందర్భంగా వారు కోరారు. అనంతరం మండలం పరిధిలోని సీతానగరం, చంద్రపురం, బోడైకుంట గ్రామాల వాగులపై నిర్మిస్తున్న ఐ లెవెల్ వంతెన పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొండ్రు మంజు భార్గవి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పాయం నరసింహారావు, జెడ్పిటిసి కొమరం హనుమంతరావు, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు కొమరం వెంకటేశ్వర్లు, కోపరేటివ్ చైర్మన్ గోగ్గేల రామయ్య, మండల ప్రధాన కార్యదర్శి ఎస్కే బాబా, రాఘవాపురం సర్పంచ్ గోగ్గేల ప్రేమకల, బిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు కొమరం వెంకటేష్, ఎస్సీ సెల్ అధ్యక్షులు వేమరి రాంబాబు, ఎండి ఖయ్యూం, వేమూరి సత్యం, దొడ్డి రాము,కీసర నరేష్ తదితరులు పాల్గొన్నారు



## జిపి కార్మికుల రాస్తారోకో

**నేలకొండపల్లి, జూలై 17(మనం న్యూస్) :** తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ జిపి కార్మికులు చేపట్టిన రిలే నిరవధిక సమ్మె సోమవారానికి 12 వ రోజుకు చేరింది. సోమవారం సమ్మె శిబిరం వద్ద పొట్టి శ్రీరాములు సెంటర్లో ఖమ్మం కోదాడ ప్రధాన రహదారిపై ధర్నా రాస్తారోకో చేపట్టి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు పగిడికత్తుల నాగేశ్వరరావు మాట్లాడారు. 13 వ రోజు సమ్మె శిబిరంలో జిపి వర్కర్స్ యూనియన్ నాయకులు ఎస్కే రహమతుల్లా, ఎం వెంకటేశ్వర్లు, పి బాబు, వి అనిత, ఎస్కే మస్తాన్, జార్జి, సైదులు, బి అరుణ, ఎం అనూష, వి నాగరాజు, వీరబాబు, బుచ్చి రాములు, బి బాబు, బి వెంకటేశ్వర్లు, టి వీరయ్య, బి ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.



## చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**మణుగూరు, జూలై 17 (మనం న్యూస్) :** ఎస్సీ వర్గీకరణ సాధన కోసం ఈ నెల 27,28,29 తేదీలలో మాదిగ హక్కుల పరిరక్షణ సమితి వ్యవస్థాపక అద్యక్షుడు మైస ఉపేందర్ ఆధ్వర్యంలో చలో ఢిల్లీ కార్యక్రమాన్ని చేపటుతునట్లు రాష్ట్ర ఉపాధ్యక్షులు సిద్దెల తిరుమలరావు తెలిపారు. సోమవారం మణుగూరు మండల కేంద్రం లోనీ బాపూజీ నగర్ లో నిర్వహించిన ఆ సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణపై మోసం చేసిన బీజేపీకి బుద్ధి చెప్పేలా పోరాటాలు చేస్తామని చెప్పారు. వచ్చే వర్షకాల పార్లమెంటు సమావేశాలలో ఎబిసిడి వర్గీకరణ,12 శాతం రిజర్వేషన్ అమలు బిల్లు పార్లమెంట్ లో ప్రవేశపెట్టాలనే డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎం హెచ్ పి ఎస్ నియోజకవర్గ నాయకులు జుంజునూరి బాబురావు పోడుతూరి రవి వేంపల్లి సతీష్ చిలకా కోటేశ్వరరావు సిద్దెల శ్రీనివాస్ పాల్గొన్నారు.



## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన బీజేపీ నాయకులు తారా ప్రసాద్

**పినపాక, జూలై 17(మనం న్యూస్) :** పినపాక మండలం దుగినేపల్లి గ్రామ పంచాయితీ నివాసి సుంకరి లక్ష్మి తల్లి పాము కాటుకు గురై గత 5 రోజుల క్రితం స్వర్గస్తులైన విషయం తెలుసుకొని భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు ధూళిపుడి. శివ ప్రసాద్ ఆధ్వర్యంలో బిజేపీ జిల్లా నాయకులు భూక్యా తారప్రసాద్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. 25 కేజీ బియ్యం, ఆర్థిక సహాయం అందజేశారు. . కడు పేదరికంలో ఉన్న సుంకరి. లక్ష్మి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజేపీ జిల్లా కార్యదర్శి దంతులూరి రామచంద్ర రాజు, సుంకరి నర్సయ్య, బిజేపీ బూత్ అద్యక్షులు యగమాటి గంగాధర్ రెడ్డి, పర్షిక సమ్మయ్య పాల్గొన్నారు.



## 27 వరకు రైతువేదికల వద్ద సదస్సులు

### జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షులు జోగేశ్వరరావు

**దమ్మపేట, జూలై 17(మనం న్యూస్) :** ఈ నెల 17 నుండి 27 వరకు పదిరోజులపాటు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా వున్నటువంటి 67 రైతువేదికల వద్ద ఆయా నియోజకవర్గాల శాసనసభ్యుల పర్యవేక్షణలో రైతుల సమావేశాలు నిర్వహించాలని దమ్మపేట గ్రామానికి చెందిన టీఎస్ ఆయిల్ ఫామ్ అడ్వైజర్ కమిటీ మెంబర్, జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షులు రావు జోగేశ్వరరావు పేర్కొన్నారు. జిల్లా రైతుబంధు సమితి సభ్యులు, మండల రైతుబంధు సమితి అధ్యక్షులు, సభ్యులు, గ్రామ రైతుబంధు సమితి అధ్యక్షులు, సభ్యులు రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు. వ్యవసాయానికి 3 గంటలు కరెంటు ఇస్తే సరిపోతుందన్న కాంగ్రెస్ కావాలో, 3 పంటలకు నీరు ఇచ్చే కేసీఆర్ ప్రభుత్వం కావాలో రైతులకు వివరించాలని కోరారు.



## గ్రామ పంచాయతీ కార్మికుల భిక్షాటన

**దమ్మపేట, జూలై 17(మనం న్యూస్) :** దమ్మపేట గ్రామంలోగ్రామపంచాయతీ కార్మికులు భిక్షాటన చేసి నిరసన తెలిపారు. ప్రభుత్వం తమను పట్టించుకోవడం లేదని, గడువు ప్రకారం 18 వరకు ఎదురు చూస్తామని, లేకుంటే కలెక్టరేట్ ముట్టడి చేస్తామని కార్మికులు తలెఇపారు. ఈ కార్యక్రమంలో 31 గ్రామ పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.



## గోదావరి ముంపు బాధితులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలి

**చర్ల, జూలై 17 (మనం న్యూస్ ) :** గోదావరి ముంపు కుటుంబాలకు ప్రభుత్వం వెంటనే ఇంటి స్థలాలు ఇవ్వాలని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. చర్లలోని కామ్రేడ్ బిఎస్ రామయ్య భవన్లో సిపిఎం జోన్ కమిటీ జనరల్ బాడీ సమావేశం సోమవారం జరిగింది. సహాయ కన్వీనర్ ధనసరి సంపత్ అధ్యక్షత వహించగా సిపిఎం చర్ల కార్యదర్శి కారం నరేష్, జోన్ కన్వీనర్ మచ్చా రామారావు, సిపిఎం మండల కమిటీ మెంబర్ బందెల చంటి, సిపిఎం నాయకులు తాళ్లూరి కృష్ణ మాట్లాడుతూ ఇంటి నిర్మాణానికి నగదును వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత సంవత్సరం భారీ వరదల సమయంలో సీఎం కేసీఆర్ ప్రకటించిన వెయ్యి కోట్లు భద్రాచలం నియోజకవర్గానికి కేటాయించాలని, గోదావరి ముంపు ప్రాంత ప్రజలందరికీ ఇండ్ల నిర్మాణం యుద్ధ ప్రాతిపదికన చేసి బాధిత కుటుంబాలకు అందజేయాలని కోరారు. గోదావరి పునరావాస కేంద్రాల్లో విద్యుత్ జనరేటర్లు లేకపోవడం వల్ల ప్రజలు చాలా చోట్ల అనేక ఇబ్బందులకు గురయ్యారని అన్నారు. చర్ల మండల అధికారులు జిల్లా అధికారులు రాబోయే



గోదారి వరదలను ముందే ముందుగానే అంచనా వేసి పునరావాస కేంద్రాల్లో సకల ఏర్పాట్లు ప్రజలకు అందేలా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు సాంబ, జోన్ కమిటీ కన్వీనర్ పామర్రు బాలాజీ, సిపిఎం పార్టీ ముఖ్య నాయకులు, పార్టీ సభ్యులు,యలం ప్రసాద్, అనిల్, పగిడేల రమేష్, పరవా శేఖర్, కొంగల జంపన్న,జగదీష్, జయదేవ్, రమేష్, గోపాల్, పూణెం వీరన్న, అయినవిల్లి శ్రీను, సోషల్ మీడియా బాధ్యులు మూర్తి, పి.రాధ, పి.నాగలక్ష్మి, తెల్లం రమణమ్మ, ఎస్ లింగమ్మ, కే పెంటమ్మ, తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## ఎంబిబిఎస్, గైనకాలజిస్ట్ డాక్టర్లను నియమించాలి

### ప్రజలకు 24 గంటల వైద్య సదుపాయం కల్పించాలి

**చర్ల, జూలై 17(మనం న్యూస్) :** చర్ల మండల కేంద్రంలోని ప్రసూతి ఆసుపత్రిలో ప్రభుత్వం నియమించిన దంత వైద్యులను తొలగించి వారి స్థానంలో ఎంబిబిఎస్ గైనకాలజిస్ట్ వైద్యులని తక్షణమే నియమించాలని సిపిఐ ఎంఎల్ ప్రజాపంతా పార్టీ ఆధ్వర్యంలో ప్రజలు అంబేద్కర్ సెంటర్లో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ చర్ల మండల కార్యదర్శి కొండా చరణ్ మాట్లాడుతూ చర్ల మండల కేంద్రంలోని ప్రసూతి ఆసుపత్రిలో ప్రభుత్వం దంత వైద్యులను నియమించడం ప్రజల్ని మోసం చేయడమేనని అన్నారు. ప్రసూతి ఆస్పత్రిలో గర్భిణీ స్త్రీలకు బాలింతలకు పసిపిల్లలకు సాధ్యమైతే సీజనల్ వ్యాధులకు వైద్యం అందించాల్సిన అవసరం తప్పనిసరి అని ఈ వైద్యం అందించాలంటే ఎంబిబిఎస్ డాక్టర్, గైనకాలజిస్ట్ డాక్టర్ ను సీమన్ సెంటర్లో నియమించాల్సి ఉందని అన్నారు. ఆసుపత్రిలో సంబంధిత వైద్యులు లేనందువల్ల రోగులు తిరుగు ముఖం పడుతున్నారని అన్నారు. చర్ల మండల కేంద్రంలోని ఈ ఆసుపత్రికి సక్రమంగా వైద్యుల్ని




నియమించలేదన్నారు. తక్షణమే జిల్లా వైద్యాధికారి, జిల్లా కలెక్టర్ స్పందించి ఈ సీమాంగ్ సెంటర్లో ఎంబిబిఎస్ డాక్టర్ని గైనకాలజిస్ట్ డాక్టర్ని సరిపడా సిబ్బందిని నియమించాలని మంచినీటి సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు సిమిడి సుజాత, రేగా ఆంద్రయ్య ,కణితి భాను ప్రకాష్, చల్లా బాలు, ఉబ్బిడి నాగేశ్వరరావు,సురేంద్ర, రాకేష్, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## పోరాట ఫలితమే వేతనాలు పెంపు : సిఐటియు

**ఇల్లందు, జూలై 17 (మనం న్యూస్):** మధ్యాహ్న కార్మికుల సమస్యలపై పోరాటాలు చేయడం వల్లనే ప్రభుత్వం వేతనాలు పెంచిందని సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జీలకర్ర పద్మ సుల్తానా పేర్కొన్నారు. ఇల్లందు సిఐటియు కార్యాలయంలో కూకట్ల శంకర్ అధ్యక్షతన సోమవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడారు. కార్మికులకు గౌరవ వేతనం ఇవ్వకుండా ఉంటే సీఐటీయూ ఆధ్వర్యంలో అనేక ఉద్యమాలు చేసిన ఫలితంగా రాష్ట్ర ప్రభుత్వం వెయ్యి రూపాయలు వేతనం ఇచ్చిందన్నారు. గత కొంతకాలంగా కనీస వేతనం ఇవ్వాలని డిమాండ్ చేస్తే గత ఏడాది మార్చి 15న ముఖ్యమంత్రి కేసిఆర్ రెండు వేలు పెంచు తున్నట్లు అసెంబ్లీ సాక్షిగా ప్రకటించి ఇవ్వడం మరిచారని, మళ్లీ పోరాటాలు చేస్తే ఈ నెల నుండి 3వేలు గౌరవ వేతనం ఇస్తామని మంత్రి సబితా రెడ్డి ప్రకటించారని తెలిపారు. ముఖ్యమంత్రి గత ఏడాది మార్చి మార్చి లో ప్రకటించిన తేదీ నుండి నేటివరకు ఏరియర్స్ కట్టి ఇవ్వాలన్నారు. అంతే కాక కోడిగుడ్లు ప్రభుత్వమే సరఫరా చేయాలని, సబ్సిడీ పై గ్యాస్ ఇవ్వాలని, మెనూ ఛార్జీలు పెంచాలనీ,




వంట కార్మికులకు పీఎఫ్, ఈఎస్ఐ,భీమా సౌకర్యం కల్పించాలని,ఐడీ కార్డులు ప్రభుత్వమే జారీ చేయాలని చేయాలన్నారు. రెండు జతల కాటన్ బట్టలు ఇవ్వాలని,పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సభ సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి అబ్దుల్ నబి పాల్గొని ప్రసంగించారు. ఈ సమా వేశంలో వెంకటమ్మ, మరియ, ఫాతిమా,కామ నాగరాజు,మహమూద్, లక్ష్మణ్, శ్రీను,సత్యనారయణ కోరి,కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ కార్మికుల భిక్షాటన

**ఇల్లందు, జూలై 17 (మనం న్యూస్):** ఇల్లందులో గ్రామపంచాయతీ కార్మికులు సోమవారం భిక్షాటన చేసిన నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు కొక్కు సారంగపాణి, బి.రామ్ సింగ్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలను పెంచి,పర్మినెంట్ చేయాలన్నారు. సుభాష్ నగర్ గ్రామపంచాయతీలో పోటీ కార్మికులను పెట్టి పనులు చేపిస్తుంటే కార్మికులు ఐక్యంగా అడ్డుకొని పనులను నిలిపివేశారని తెలిపారు. సమ్మె శిబిరం వద్దకు ఐఎఫ్టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.అన్వేష్, పి.డి.ఎస్.యు జిల్లా ప్రధాన కార్యదర్శి ఇర్ప రాజేష్ హాజరై సమ్మెకు సంఘీభావం తెలిపి సంపూర్ణ మద్దతును ప్రకటించారు. మండల జేఏసీ చైర్మన్ తొగర సామెల్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి ఎస్కే యాకూబ్ షావాలి, ఇల్లెందు



ఏరియా కమిటీ అధ్యక్షులు డి.మోహన్ రావు జేఏసీ నాయకులు రామిశెట్టి నరసింహారావు, రామల్ల మోహన్ రావు,అరుణ, కమల, సుమలత, ఝాన్సీ, భాగ్యమ్మ, గోపి, జి.లక్ష్మణ్, విజయ్ కుమార్, రాధాకృష్ణ ఆర్కే, శ్రీను, కిరణ్ తిరుపతి, కోటి, నాగరాజు,గోపి,లక్ష్మణ్, బి.కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# మోరంపల్లి బంజరలో బస్టాండ్ ఏర్పాటు చేయాలి

**బూర్గంపహాడ్ జులై 17 ( మనం న్యూస్):** బూర్గంపహాడ్ మండల పరిధిలోని మోరంపల్లి బంజర గ్రామ పంచాయతీ నైజాం నవాబుల కాలం నాటి ఊరు...నాడు బూర్గంపహాడ్ తాలూకా నియోజక వర్గం. ఇప్పుడు మండల కేంద్రం కు సమీపంలో ఉన్న గ్రామం. ఒక వైపు పవిత్ర పుణ్యక్షత్రాలు..మరో వైపు పరిశ్రమలు కు వెళ్ళే కూడలి లో ఉండటం వల్ల ఎంతో ప్రాచుర్యం పొందింది.. మోరంపల్లి బంజరు తొలి కాలంలో ప్రధాన సెంటర్ లో రోడ్డు పక్కన ఒక రేకుల షెడ్డు ఉండేది... ఆ తర్వాత రెండు రోడ్ల మధ్యలో పాల్వంచ లయన్స్ క్లబ్ ప్రయాణికుల కోసం బస్ స్టాండ్ నిర్మిచారు. ఇది ప్రయాణికులకు ఎంతో సౌలభ్యంగా ఉండేది... అభివృద్ధి క్రమంలో హైవే రోడ్డు నిర్మాణం కోసం రోడ్డు విస్తరణ జరిగింది...హైవే రోడ్డు తో బంజరు రూపు రేఖలు కొన్ని మారాయి...మొదటి నుంచి వ్యవసాయ రంగంలో ఉన్న బంజరు చిరు వ్యాపార రంగాల్లో కూడా అభివద్ధి నోచుకుంటుంది...ఇక్కడ ప్రభుత్వ కార్యాలయాలు..వైద్య శాల



.ఉండటం ప్రజల రాకపోకలు పెరిగాయి.. ఆర్టీసి.ప్రైవేట్ బస్ సంస్థ లు..ఇక్కడ బస్ స్టాప్స్ సదుపాయం కల్పించారు..ఇంతగా ఉన్న మేజర్ గ్రామ పంచాయతీ కి బస్టాండ్ లేదు. ప్రయాణికులు బస్టాండ్ లేక ఎండకు ఎండుతూ వానకు తడుస్తూ తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఇప్పటికైనా బంజరలో బస్టాండ్ ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# వర్షాకాలం వచ్చినా రేగుల కుంట చెరువు అలుగు పూర్తి చేయలే..

## నాలుగేళ్ల క్రితం పాడైన అలుగు... పట్టించుకోని అధికారులు...

## టిడిపి నియోజకవర్గ నాయకులు చందా మధు

**కరకగూడెం, జూలై 17 (మనం న్యూస్):** చిరుమళ్ళ గ్రామపంచాయతీ పరిధిలోని కౌలూరు గ్రామంలో ఉన్న రేగులకుంట చెరువు అలుగు కూలిపోయి నాలుగు సంవత్సరాలు పూర్తయిన ఇరిగేషన్ అధికారులు అటువైపు చూడలేదని టిడిపి పినపాక నియోజకవర్గం నాయకులు చందా మధు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. రైతులతో కలిసి చెరువుకు పరిశీలించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. గత నాలుగు సంవత్సరాలుగా రైతులు అధికారులతో అలుగు కోతకు గురై కొట్టుకపోయిందని సమాచారం చెప్పినా ఇంతవరకు అధికారులు ఇటువైపు తిరిగి చూడలేదని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సంవత్సరం ఉపాధి హామీ పనులలో చెరువు కట్టమీద మట్టి పోశారు కానీ అలుగు ఏర్పాటు చేయలేదన్నారు. చెరువులో నీరు నిలవ లేకుండా చెరువు ఆయకట్టుకు నీరు ఎలా అందుతుందని, కాంట్రాక్టర్ నాసిరకపు పనులు సంబంధిత అధికారుల ఉదాసీనత



వలన రైతులకు తీవ్ర నష్టం ఏర్పడుతుందని ఆయన అన్నారు. దశాబ్ది ఉత్సవాల్లో చెరువుల పండగ నిర్వహించారు కానీ చెరువులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడంలో అధికారులు పూర్తిగా విఫలం అయ్యారని అన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చెరువుకు అలుగు పనులు చేపట్టి రైతులకు నీరు అందించే విధంగా చూడాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# ముఖ్యమంత్రి మాటలు నీటిపై రాతలు

**భద్రాచలం, జూలై 17( మనం న్యూస్) :** ముఖ్యమంత్రి మాటలు నీటిపై రాతలని కాంగ్రెస్ నాయకులు తెల్లం వెంక్రటావ్ విమర్శించారు. పొంగులేటి, తెల్లం క్యాంపు కార్యాలయంలో సోమవారం జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ భద్రాచలం లో గతేడాది సంభవించిన వరదల నేపధ్యంలో ఈ ప్రాంత అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ వెయ్యి కోట్లు ప్రకటించి నేటికి సరిగ్గా ఏడాది కావస్తుందని నేటికీ పైసా మంజూరు చేయలేదన్నారు. భద్రాచలం ప్రాంతానికి ఏ హామీ ఇచ్చినా నెరవేర్చలేదన్నారు. 2015 లో భద్రాచలం ప్రాంతం ,రామాలయం అభివృద్ధి కొరకు100 కోట్లు ప్రకటించి, రూపాయి విడుదల చేయలేదన్నారు. వెంటనే కేసీఆర్ పూర్తి స్థాయిలో నిధులు మంజూరు చేసి వరదల నుంచి ఈ ప్రాంతాన్ని రక్షించే విధంగా రక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం పొంగులేటి మండల బాద్యులు రత్నం రమాకాంత్, బాంబోతుల



రాజీవ్, ఎండీ నవాబ్, రత్నం రజినీకాంత్, ట్రేడ్ యూనియన్ నాయకులు చుక్క సుధాకర్, మహిళానాయకురాలు జాస్తి గంగా భారతి, పిట్టల లక్ష్మి కాంతం యూత్ నాయకులు గాడి విజయ్, ఆకుల వెంకట్,మాచినేని భాను తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ నాయకులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలి

**తిరుమలాయపాలెం, జూలై 17 (మనం న్యూస్) :** తిరుమలయపాలెం మండలం జల్లేపల్లి గ్రామంలో కాంగ్రెస్ కార్యకర్తలపై జరిగిన దాడిని ఖండిస్తూ దాడి చేసిన వారిపై చట్టరీత్యా కేసు నమోదు చేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ధర్నా



నిర్వహించారు. స్పందించిన సీఐ దాడులు చేసిన వారిపై కేసులు చేస్తా అనడంతో ధర్నా విరమించారు. అనంతరం మీడియాతో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ గారు పీసీసీ సభ్యులు రాయల నాగేశ్వరావు మాట్లాడుతూ పాలేరు నియోజకవర్గస్థాయిలో అధికార బిఅర్ఎస్ పార్టీ నాయకులు పోలీసు వ్యవస్థని కంట్రోల్లో పెట్టుకొని కాంగ్రెస్ కార్యకర్తల పైన దాడి చేయించి మళ్లీ తిరిగి వాళ్లపై కేసులు పెట్టి కేసు విరమించుకునేందుకు పార్టీ ఆఫీసుకు పిలిపించి తమ పార్టీలో చేరాలని భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారని అన్నారు. ఇంతకముందు కూడా మండల పార్టీ అధ్యక్షుడు పై కేసులు ఉన్నాయి. అవన్నీ పక్కకు పెట్టేసి పోలీస్ వ్యవస్థ నీరు కారుస్తున్నారన్నారు. పోలీస్ ఉన్నత అధికారులు మీకు న్యాయం చేస్తాము అని అన్నారు కనుక ధర్నా వాయిదా వేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమం లో మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు పిసిసి అధికార ప్రతినిధి మద్ది శ్రీనివాస్ రెడ్డి కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు శేఖర్ గౌడ్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు బొందయ్య మండల కాంగ్రెస్ నాయకులు ఉన్నం రాజశేఖర్ పాలేరు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కీసర సంకీర్త రెడ్డి జూలకంటి సాగర్ రెడ్డి పోట్ల కిరణ్ నాగేశ్వరరావు లింగయ్య ఎంపీటీసీ పాపా నాయక్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు శ్రీనివాస్ వివిధ గ్రామ కాంగ్రెస్ నాయకులు శ్రీను రమణ భద్రు దేవేందర్ వెంకన్న మల్లయ్య అంజయ్య రాజేందర్ ఆశీర్వాదం ఖాదర్ శంకర్ మధార్ ఉపేందర్, జి.మోహన్ యూత్ కాంగ్రెస్ మండల కో ఆర్డినేటర్ బత్తుల రమేష్ యూత్ కాంగ్రెస్ నాయకులు నాగుల్ మీరా పాల్గొన్నారు

# 19న కాంగ్రెస్ కార్యాలయం ప్రారంభోత్సవం

## మండల అధ్యక్షుడు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్

**కరకగూడెం, జూలై 17 (మనం న్యూస్):** ఈ నెల 19న కాంగ్రెస్ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్నట్లు మండల అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ తెలిపారు. సోమవారం జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన



మాట్లాడుతూ బుధవారం ఉదయం 9.00 గంటలకు జరిగే నూతన కార్యాలయం ప్రారంభోత్సవానికి భద్రాచలం ఎమ్మెల్యే, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు పొదెం వీరయ్య హాజరు కానున్నారని తెలిపారు. కాంగ్రెస్ నియోజకవర్గ మండలాల నాయకులు, కార్యకర్తలు, సీనియర్ నాయకులు, ప్రజా ప్రతినిధులు,గ్రామ కమిటీ అధ్యక్షులు, సర్పంచులు,మహిళా నాయకులు,అభిమానులు, పెద్ద ఎత్తున హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కరకగూడెం మండల కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు నాగ బండి వెంకటేశ్వర్లు, బీసీ సెల్ అధ్యక్షులు బైరిషెట్టీ రామారావు,కార్యదర్శి షేక్ రఫీ,సీనియర్ నాయకులు.హకీమ్, తదితరులు పాల్గొన్నారు

# గురుకులాలలో ఖాళీగా ఉన్న సీట్లను భర్తీ చేయాలిః పీడిఎస్‌యు

**ఇల్లందు, జూలై 17 (మనం న్యూస్)ః** జిల్లాలోని గురుకులాల్లో ఖాళీగా ఉన్న సీట్లను వెంటనే భర్తీ చేయాలని పీడిఎస్‌యు జిల్లా ప్రధాన కార్యదర్శి ఇర్పా రాజేష్ డిమాండ్ చేశారు. ఇల్లందు ఐఎఫ్టియు కార్యాలయంలో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పీడిఎస్‌యు ముఖ్య నాయకుల సమావేశం సోమవారం జిల్లా నాయకులు



భూక్య శ్యామ్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ ఐటిడిఏ పరిధిలో ఉన్నటువంటి గురుకులాలలో పదవ తరగతి సప్లమెంటరీ లో పాస్ అయినటువంటి విద్యార్థులకు సీట్లు కేటాయించాలన్నారు. విద్యార్థులకు ఇంకా పాఠ్య పుస్తకాలు యూనిఫామ్స్ పూర్తి మొత్తంలో అందలేదన్నారు. విద్యార్థుల సంఖ్య పెంచడం కోసం గురుకులాలు సహకరించాలని వారు అన్నారు. పేద మధ్య తరగతి విద్యార్థులకు గురుకులాలు ఒక దిక్సూచిలా మారాయానీ అవి విద్యార్థులపై తల్లి ప్రేమ చూపిస్తున్నాయని, గురుకులాలలో మౌలిక సదుపాయాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు నాయకులు సాయి, సోమేశ్, టిల్లు తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల పట్ల నిర్లక్ష్య వైఖరి తగదు

## బిఎస్పీ జిల్లా ఇన్ చార్జ్ తడికల శివకుమార్

**చర్ల, జూలై 17 (మనం న్యూస్) :** పన్నెండు రోజులు గా న్యాయ మైన డిమాండ్ లను నెరవేర్చాలంటూ పారిశుధ్య కార్మికులు చేస్తున్న నివదిక దీక్షకు బిఎస్పీ జిల్లా ఇన్ చార్జ్ తడికల శివకుమార్ తమ పార్టీ సభ్యులతో కలిసి చర్లలో సోమవారం నాడు మద్దతు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మల్టీ పర్పస్



విధానం తో కార్మికుల ను తక్కువ జీతానికే పరిమితం చేసి బానిసలుగా ప్రభుత్వం వినియోగించుకుంటోందన్నారు. కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ పద్ధతిన నియామకాలు జరిపి కార్మిక చట్టాలని ఉల్లంఘిస్తోందనానరు. ఇది రాజ్యాంగ విరుద్ధమని అన్నారు. తక్షణమే వారి సమస్యలను పరిష్కరించాలని లేని ఎడల ఉద్యమం ఉధృతమయ్యేందుకు సహకరిస్తామని అన్నారు. డాక్టర్ ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ ఆద్వర్యంలో రానున్న బహుజన రాజ్యం లో కార్మికులందరిని పర్మినెంట్ చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమం లో చర్ల మండల అధ్యక్షుడు కూరపాటి వీర్రాజు, తదితర బిఎస్పీ నాయకులు పాల్గొన్నారు.

# మల్టీపర్పస్ వర్కర్స్ కి సంఘీభావం

## రూ.5 వేలు అందజేసిన కాంగ్రెస్ నాయకులు

**బోనకల్, జూలై 17(మనం న్యూస్) :** గత కొన్ని రోజులుగా కొనసాగుతున్న మల్టీ పర్పస్ వర్క్స్ కి ఈ రోజు మండల కాంగ్రెస్ నాయకులు. పిసిసి నెంబర్ పైడిపల్లి కిషోర్ కుమార్ ఆధ్వర్యంలో వారి సమ్మెకు సంఘీభావం ప్రకటించారు. మధ్యాహ్నం భోజనం కీ ఆర్థిక సహాయం గా 5000 వేల



రూపాయలు అందించడం జరిగింది.. ఈ కార్యక్రమంలో డీసీసీ కార్యదర్శి బంద నాగేశ్వరరావు. జడ్పిటిసి మోదుగు సుధీర్ బాబు. మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు భూక్యా భద్రు నాయక్ కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు....

## పంచాయతీ కార్మికుల రాస్తారాకో



**కూసుమంచి, జూలై 17 ( మనం న్యూస్ ) :** కూసుమంచి మండల కేంద్రంలో పంచాయతీ కార్మికులు తమ న్యాయమైన డిమాండ్లు నెరవేర్చలాంటూ ఖమ్మం – సూర్యాపేట రహదారి పై రాస్తారోకో నిర్వహించారు. నేటి తో 11వ రోజుకి సమ్మె చేరుకున్న ప్రభుత్వానికి చీమ కుట్టినట్లు కూడా లేదని, త్వరగా తమ డిమాండ్లు నెరవేర్చాలని,మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, 8గంటల పని విధానాన్ని అమలు చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించడంతో పాటు కనీస వేతనంగా 19,500అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ రాస్తారోకోలో ఐఎఫ్టియూ రాష్ట్ర నాయకుడు ఇరుగు. వెంకన్న మండల పంచాయతీ కార్మికులు నలగాటి ,ప్రవీణ్. జంగిలి వెంకటనారాయణ , గోపి ముత్తయ్య . గోపి బిక్షం . శ్రీను . పిట్టల వీరయ్య . కొక్కిరేణి గురవయ్య . నాగేశ్వరరావు పాల్గోన్నారు.

## గ్రామపంచాయతీ కార్మికులు భిక్షాటన

### - వినూత్న రీతిలో నిరసన, రాస్తారోకో..



**ఏన్కూరు, జూలై 17(మనం న్యూస్):** తమ సమస్యలు పరిష్కరించాలని గత 12 రోజులుగా రాష్ట్ర వ్యాప్త సమ్మె చేస్తున్న గ్రామపంచాయతీ కార్మికులు సోమవారం వినూత్న రీతిలో భిక్షాటన చేసి నిరసన తెలిపారు. మండల కేంద్రంలోని అన్ని దుకాణాల వద్దకు వెళ్లి కార్మికులు భిక్షాటన చేశారు. అనంతరం ప్రధాన కూడలిలో జాతీయ రహదారిపై మానవహారం చేపట్టి రాస్తారోకో నిర్వహించారు. సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు భూక్య వీరభద్రం, కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు వేముల కృష్ణ ప్రసాద్ సంఘీభావం తెలిపారు. కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, లేదంటే రాబోయే ఎన్నికల్లో కార్మికుల సత్తా చాటుతామన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి ఏర్పుల రాములు, సిపిఎం సీనియర్ నాయకులు బానోత్ బాలాజీ, గ్రామపంచాయతీ కార్మికులు ముత్యాలరావు, నెల్లూరి బిక్షమయ్య, మేడి రాములు, రాంసింగ్, రాంబాబు, కిషన్, భద్రయ్య, సైదులు, వెంకటేశ్వర్లు, కోటి, కాటయ్య పాల్గొన్నారు.

## విలేకరుల ఇండ్లపై దాడి చేయడం హేయం:

**తిరుమలాయపాలెం, జూలై 17 (మనం న్యూస్):** ప్రజలకు రక్షణగా. ఒక ధైర్యంగా ఎప్పటికప్పుడు ప్రజలకు విషయాలు తెలియజేస్తున్న పత్రిక విలేకరుల ఇండ్లపై కక్షలతో దాడి చేయడం సిగ్గుచేటని సిపిఐ (ఎంఎల్ )న్యూ డెమోక్రసీ తిరుమలాయపాలెం మండల కార్యదర్శి తిమ్మి డి హనుమంతరావు తీవ్రంగా ఖండించారు. దమ్మాయిగూడెం గ్రామానికి చెందిన విలేకరైన బోడపాట్ల సతీష్ ఇంటి పై నిద్రిస్తున్న సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు అర్ధరాత్రి దాడి చేసి నష్టపరచటం సరైన పద్ధతి కాదని తెలిపారు. దుండగులను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకొని శిక్షలు విధించాలని అన్నారు. దాడి చేయడాన్ని మేధావులు. ప్రగతిశీల వాదులు. ప్రజాస్వామ్యవాదులు. కార్మికులు .కర్షకులు. విద్యార్థులు ప్రతి ఒక్కరూ ఖండించాలని కోరారు.

## బిఎస్పీలో చేరిన 40 కుటుంబాలు



**తిరుమలాయపాలెంచ జూలై 17 (మనం న్యూస్) :** మండల పరిధిలోని సోలిపురం గ్రామపంచాయతీ శివారు పిక్య తండా హాలవత్ తండ సూలిపురం గ్రామాల్లో వివిధ రాజకీయ పార్టీలకు చెందిన 40 కుటుంబాలు బి.ఎస్.పి పాలే డివిజన్ అధ్యక్షులు వెన్నపోయిన రమేష్ యాదవ్ బీఎస్పీ మండల పార్టీ అధ్యక్షులు హలవత్ బిక్కు నాయక్ ఆధ్వర్యంలో వివిధ రాజకీయ పార్టీలు చెందిన 40 కుటుంబాలు బీఎస్పీ పార్టీలో చేరడంతో వారికి కండువులతో కప్పి స్వాధరంగా ఆహ్వానించారు 45వ బూత్ నెంబర్ లో 20 మంది తో కమిటీ నిర్మాణం చేయడం. జరిగింది బూత్ అధ్యక్షులు గా భానోత్ లింగ నాయక్ పీక్య తండా, ఉపాధ్యక్షులు పంది రాములు, ప్రధాన కార్యదర్శి గొడుగు వెంకన్న, కార్యదర్శి హలవత్ రాజు, కోశాధికారి భానోత్ సుమన్ ఎక్మ్రిగీవంగా ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథి లు గా ఎన్నబోయిన రమేష్ యాదవ్ పాలేరు అసెంబ్లీ అధ్యక్షులు,మరియు కళావత్ బిక్కు నాయక్ మండల అధ్యక్షులు తిరుమలాయపాలెం అదేవిధంగా నల్లగట్టు శంకర్ మహారాజ్ పాలేరు అసెంబ్లీ ఉపాధ్యక్షులు తదితరులు నాయకులు పాల్గొన్నారు

## దాడి చేసిన దుండగులను శిక్షించాలి : రవీందర్ రెడ్డి



**తిరుమలాయపాలెం జూలై 17 (మనం న్యూస్):** దమ్మాయిగూడెం గ్రామానికి చెందిన ఎలక్ట్రానిక్ మీడియా విలేఖరి బోడపట్ల సతీష్ ఇంటిపై గత రాత్రి గుర్తుతెలియని కొందరు వ్యక్తులు దాడి చేసి కారు అద్దాలను పగలగొట్టడం జరిగినది ఈ సంఘటనకు సంబంధించినటువంటి వ్యక్తులను పోలీస్ శాఖ వారు వెంటనే దర్యాప్తు చేసి తగిన నిందితులను గుర్తించి మరల ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని వైయస్సార్ తెలంగాణ పార్టీ అధినేత్రి వైయస్ షర్మిల రెడ్డి పాలేరు నియోజకవర్గం వ్యక్తిగత సహాయకులు నంద్యాల రవీందర్ రెడ్డి వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి అన్న బత్తుల కృష్ణ యువజన విభాగం అధ్యక్షులు దూదిమెట్ల వెంకట్ డిమాండ్ చేశారు

# దళితులందరికీ దళిత బంధు ఇవ్వాలి

### –కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి నందిపాటి మనోహర్ డిమాండ్



**తిరుమలాయపాలెం, జూలై 17 (మనం న్యూస్ ) :** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన దళిత బంధు పథకాన్ని ఎలాంటి రాజకీయ జోక్యం లేకుండా దళితులందరికీ ఇవ్వాలని, గ్రామపంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) జిల్లా ప్రధాన కార్యదర్శి నందిపాటి మనోహర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు సోమవారం స్థానిక మండల కేంద్రంలోనీ బస్టాండ్ సెంటర్లో కెవిపిఎస్ మండల నాయకులు నాగటి సురేష్ అధ్యక్షతన నిర్వహించిన కెవిపిఎస్ మండల స్థాయి సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగిస్తూ దళితులు ఎంతో ఆశతో ఎదురుచూస్తున్న దళిత బందును కేవలం కొద్ది మందికి మాత్రమే ఇచ్చి చేతులు దులుపు కోవడం సరైనది కాదని, జిల్లాలోనీ దళితులందరికీ దళిత బంధు పథకాన్ని అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గతంలో ప్రభుత్వం దళితులకు అనేక వాగ్దానాలు ఇచ్చి మోసం చేసిందని ఈ పథకాన్ని కూడా అమలు చేయకుండా మోసం చేయొద్దని వారు కోరారు. గతంలో నియోజవర్గానికి 100 యూనిట్లు కేటాయించి అది అమలుకు నోచుకోలేదని ప్రస్తుతం నియోజకవర్గానికి 1100 యూనిట్లు ఇస్తామని ప్రకటించి నెలలు దాటుతున్న నేటికీ అమలుకు నోచుకోలేదనీ వారు విమర్శించారు. మండలానికి 2000 మందికి తప్పకుండా యూనిట్లను పెంచాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక ఎమ్మెల్యేల చేతులలో ఈ పథకాన్ని పెట్టి అవినీతి పరం చేయొద్దని జిల్లా కలెక్టర్, అధికార యంత్రాంగం ద్వారా నిజమైన లబ్ధిదారులను గుర్తించి దళిత బందును నిష్పక్షపాతంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా నాయకులు పాపిట్ల సత్యనారాయణ, కొమ్ము శ్రీను, డివైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ కె బషీర్, వ్యకాస మండల కార్యదర్శి అంగిరేకుల నర్సయ్య, సిఐటియు మండల కన్వీనర్ బి.వీరన్న, నాయకులు, పల్లి రమేష్, మహేందర్, కొమ్ము నాగేశ్వరరావు, శ్రీ లక్ష్మి, ఎస్ రాము, భద్రయ్య, సుమతి, పుట్టల ఉపేందర్, మెంటం వెంకన్న, వాణి, నాగార్జున, వి. సురేష్ తదతరులు పాల్గొన్నారు.

# జేఏసీ ఆధ్వర్యంలో పంచాయతీ కార్మికుల ధర్నా



**కారేపల్లి రూరల్, జూలై17 (మనం న్యూస్) :** తమ సమస్యలు పరిష్కరించాలని పంచాయతీ కార్మికులు నిర్వహిస్తున్న సమ్మె సోమవారం నకు 12 రోజులకు చేరుకుంది. సోమవారం మండల పరిధిలోని కారేపల్లి క్రాస్ రోడ్ లో పంచాయితీ కార్మికులు జేఏసీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య మాట్లాడుతూ కార్మికుల సమస్యలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. సుమారు గంటన్నరపైగా ధర్నా చేయడంతో కారేపల్లి ఖమ్మం ప్రధాన రహదారిపై భారీగా వాహనాలు నిలిచిపోయాయి. వాహనాలలో నిరీక్షించిన ప్రయాణికులు ఒకానొక సందర్భంలో ధర్నా చేస్తున్న వారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో పంచాయతీ కార్మికులు, జేఏసీ నాయకులు, ప్రజల మధ్య వాగ్వాదం చోటుచేసుకుని కొంత ఉద్రిక్త పరిస్థితికి దారితీసింది. అక్కడే ఉన్న కారేపల్లి ఎస్సై పుష్పాల రామారావు జోక్యం చేసుకొని ప్రయాణికులకు, పంచాయతీ కార్మికులకు, జేఏసీ నాయకులకు సర్ది చెప్పి ప్రశాంతంగా ధర్నాను విరమింప చేసి ట్రాఫిక్ పునరుద్ధరణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో సిపిఎం, సిపిఐ, ఎమ్మెల్యే డెమోక్రసీ, ప్రజా పంథా, బిజెపి, కాంగ్రెస్ నాయకులు కే నరేంద్ర, కొండబోయిన, దుగ్గి కృష్ణ, ఎర్ర బాబు, బోళ్ళ రామస్వామి, వై ప్రకాష్, వై జానకి, దానసరి శ్రీను, తురక నారాయణ, సుజాత, సువర్ణపాక జ్యోతి, మల్లేష్, జిత్తా నాయక్, తురక అనిల్, గడ్డం దిలీప్, విజయ భాయ్, ఈశ్వరి నందరాజు, మల్లెల నాగేశ్వరరావు, గుగులోతు శ్రీను నాయక్, షేక్ మజీద్ పాషా, భూక్య మాన్సింగ్, హేమ్ల తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్రంలో ఎక్కడా ఉచిత విద్యుత్ లేదు

### కాంగ్రెస్ రాష్ట్ర నాయకురాలు రామ సహాయం మాధవి రెడ్డి ఫైర్



**తిరుమలాయపాలెం జూలై 17 (మనం న్యూస్):** రాష్ట్రంలో 24 గంటలు ఉచిత కరెంటు ఇస్తున్నానని చెబుతున్న రాష్ట్ర ప్రభుత్వానివి ప్రచార ఆర్భాటాలే తప్ప ఆచరణ మాత్రం శూన్యమని రాష్ట్రంలో ఎక్కడా ఉచిత విద్యుత్ అమలు కావడం లేదని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు రామసహాయం మాధవి రెడ్డి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఈ సందర్భంగా ఆమె ఒక ప్రకటనలో మాట్లాడుతూ కాంగ్రెస్ బలపడుతుందని, దేశవ్యాప్తంగా కాంగ్రెస్ కు పెరుగుతున్న ఆదరణ చూసి ఓర్వలేక టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి మాటలను వక్రీకరిస్తూ కాంగ్రెస్ పై విషం చిమ్ముతున్నారని అన్నారు.ఉచిత విద్యుత్ పథకం అమలు చేసింది కాంగ్రెస్ పార్టీ కాదా అని ప్రశ్నించారు. 24 గంటలు ఉచిత కరెంటు పేరుతో రైతులను మభ్యపెడుతూ బడా పారిశ్రామికవేత్తలకు ఉచితంగా కరెంటు సరాఫర చేస్తు వారి దగ్గర నుండి కమీషన్లు దండుకుంటున్న ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రభుత్వం కాదా అని ప్రశ్నించారు. తానా సభలో టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి ఎక్కడ కూడా ఉచిత కరెంటు నిలిపివేస్తామని చెప్పలేదని ఆమె అన్నారు. జరిగేదంతా ప్రజలు చూస్తున్నారని ఏసీ,డీసీ చార్జీల పేరుతో అదనపు వసూళ్లు చేసింది బీఆర్ఎస్ ప్రభుత్వం కాదా అని ప్రశ్నించారు. ఉచిత కరెంటు పేరుతో చేస్తున్న దిగాను కాంగ్రెస్ పార్టీ కచ్చితంగా బయటపెడుతుందని హెచ్చరించారు.

## గ్రామ పంచాయతీ సమ్మెకు కాంగ్రెస్ సంఘీభావం

**తిరుమలాయపాలెం, జూలై 17 (మనం న్యూస్):** మండల కేంద్రంలో గ్రామపంచాయతీ మల్టీపర్పస్ వర్కర్స్ చేస్తున్న సమ్మెకు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, టీపీసీసీ సభ్యులు రాయల నాగేశ్వరరావు సంఘీభావం తెలియజేశారు.. అనంతరం వారు మాట్లాడుతూ పంచాయతీ కార్మికుల సమ్మెకు అండగా కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని, రాబోయే కాంగ్రెస్ ప్రభుత్వంలో కార్మికుల డిమాండ్లను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు..ఈ కార్యక్రమం లో మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు పిసిసి అధికార ప్రతినిధి మద్ది శ్రీనివాస్ రెడ్డి కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు శేఖర్ గౌడ్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు బొందయ్య పాలేరు డివిజన్ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సంకీర్త రెడ్డి మండల కాంగ్రెస్ నాయకులు ఉన్నం రాజశేఖర్ జూలకంటి సాగర్ రెడ్డి పోట్ల కిరణ్ నాగేశ్వరరావు లింగయ్య ఎంపీటీసీ పాపా నాయక్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు శ్రీనివాస్ వివిధ గ్రామ కాంగ్రెస్ నాయకులు శ్రీను రమణ భద్రు దేవేందర్ వెంకన్న మల్లయ్య అంజయ్య రాజేందర్ ఆశీర్వాదం ఖాదర్ శంకర్ మధార్ ఉపేందర్ ఎన్ యస్ యు ఐ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు జి.మోహన్ యూత్ కాంగ్రెస్ మండల కో ఆర్డినేటర్ బత్తుల రమేష్ యూత్ కాంగ్రెస్ నాయకులు నాగుల్ మీరా రాజేందర్ సాయి వేణు ప్రసాద్ మరియు తదితరులు పాల్గొన్నారు

# అమ్మినట్లే అమ్మి... అక్రమంగా పట్టా

## సొంతవాళ్లే వెన్నుపోటు పొడిచారంటూ ఆవేదన

## న్యాయం చేయండంటూ విన్నవించుకున్న రైతు సంఘం రామకృష్ణ



**కల్లూరు జూలై 17( మనం న్యూస్):** తనకు భూమి అమ్మినట్లే అమ్మి అక్రమంగా నాకు తెలియకుండా పట్టా పాస్ పుస్తకాలు చేయించుకొని నన్ను నా సొంత వాళ్లే వెన్నుపోటు పొడిచారని మండల పరిధిలోని జిడిబీ పల్లికి చెందిన సంగం రామకృష్ణ అనే రైతు తనకు జరిగిన అన్యాయాన్ని మీడియా సమక్షంలో వాపోయారు. తాను చెప్పిన వివరాల ప్రకారం అమ్మిన భూమిని తిరిగి సొంత బంధువులే ఎవరికి చెప్పకుండా ఆ భూమిని తన భార్య పేరు మీదతో పట్టా చేయించుకొని నన్ను నట్టేట ముంచాడని ఆవేదన వ్యక్తం చేశారు. మేజరు గ్రామపంచాయతీ పరిధిలోని గోపాల దేవబోయినపల్లి గ్రామానికి చెందిన సంగం రామకృష్ణ 2000 సంవత్సరంలో సర్వేనెంబర్ 35/ఇ లో 15 కుంటల మెట్ట స్థలాన్ని తన బంధువైన బలుసుపాటీ ముత్తయ్య వద్ద కొనుగోలు చేశాడని ఆ స్థలములో 2001లో సుమారు 157 టేకు చెట్లను వేసి చుట్టూ ఫెన్సింగ్ వేసి మొక్కలు పెంచుకోవడం జరిగిందని తెలిపాడు. గత 23 సంవత్సరాల నుండి ఆ భూమి తన స్వాధీనంలోనే ఉందని మొక్కల సంరక్షణ తానే చూసుకుంటున్నట్టు తెలిపారు. గత కొద్ది రోజులుగా అదే గ్రామానికి చెందిన భూమి అమ్మిన బలుసుపాటి ముత్తయ్య చిన్న కుమారుడైన బలుసుపాటీ వెంకటేష్ అక్రమంగా 15 గుంటల భూమిని తన భార్య బలుసుపాటీ సత్యవేణి పేరుమీద పట్టా చేయించుకుని రైతుబీమా, రైతుబంధు, వివిధ బ్యాంకులలో రుణాలు పొందుతూ అక్రమాలకు,పాల్పడుతూ తనదైన శైలిలో రుణాలు పొందేందుకు రామకృష్ణకు అమ్మిన భూమిలో బ్యాంకర్లతో ఫోటోలు దిగుతూ ఉండగా గమనించిన గ్రామస్తులు అనుమానంతో ఇవేంటి ఇక్కడ? ఎందుకు నీవు ఫోటోలు దిగుతున్నావని అడుగగా లోను కొరకు అని మీకు సంబంధం లేని విషయమని అక్కడి నుండి వెళ్లిపోయారు. జరిగిన సంభాషణలను సంఘం రామకృష్ణకు తెలియజేయగా విషయం తెలుసుకున్న సంఘం రామకృష్ణ అధికారుల వద్ద నుండి పూర్తి వివరాలు సేకరించగా తనకు అమ్మిన భూమిని ఎవరికి తెలియకుండా తన భార్య మీద అక్రమంగా పట్టా చేయించుకొని భూమి హక్కులు నావే అంటూ అనేక చోట్ల పలు రుణాలపై దరఖాస్తులు చేసుకున్నారని తెలుసుకున్నారు. తక్షణమే స్థానిక పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేయగా, తీగలాగితే డొంక కదిలినట్లు అనేక విషయాలు వెలుగు చూశాయని తెలిపారు. సదరు వ్యక్తి చేసిన మోసం బయటకు రావడంతో గ్రామస్తులు ఒక్కసారిగా ఆలోచనలో పడ్డారు. సొంతవాళ్లే రిజిస్ట్రేషన్ చేయించుకొవటం దుర్మార్గమైన విషయమని అన్నారు. ఏపుగా పెరుగుతున్న మొక్కలను ప్రతిరోజు చూసుకుంటున్నానని కానీ సొంతవాళ్లే ఇంత అక్రమాలకు పాల్పడతారని ఊహించుకోలేకపోతున్నానంటూ ఆవేదన వ్యక్తం చేశాడు. జరిగిన అన్యాయాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించి అధికారులు తనకు తగిన న్యాయం చేయాలని వేడుకుంటున్నాడు

# ప్రాణబిక్ష పెట్టండి...!

## భర్త ప్రాణాలు కాపాడుకునేందుకు దాతల కోసం ఎదురుచూపులు



**కల్లూరు జూలై 17( మనం న్యూస్):** రెక్కాడితే గాని డొక్కాడని నిరుపేద కుటుంబాలలో ఆర్థిక సంక్షోభం ఏర్పడితే వారి అవస్థలు వర్ణనాతీతం. కుటుంబ సభ్యుల భవిష్యత్తు భద్రత ఇంటి యజమానిపై ఆధారపడి ఉంటుంది. ఇంటి యజమాని అచేతన స్థితిలో ఉంటే ఆ కుటుంబ పరిస్థితి భగవంతుడికెరుక. అటువంటి దుర్భరమైన స్థితి మండల కేంద్రంలోని శాంతినగర్ లో చోటు చేసుకుంది. 32 ఏళ్లకే తన భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారి మృత్యువుతో పోరాడుతున్నాడు. తన కళ్లేదుటే కుటుంబం ఆర్థిక స్థితిగతులతో అవస్థల పడుతున్న తానేమి చేయలేక దీనంగా ఎదురుచూస్తున్నాడు. పిల్లలకు బంగారు భవిష్యత్తు అందిస్తాడనుకున్న భర్త అనారోగ్యంతో అవస్థ పడుతుంటే తన ఆరోగ్యాన్ని కాపాడుకోలేని ఆర్థిక స్థితి తనని దాతల సహాయం కోసం ఎదురుచూస్తూ తన భర్తకు ప్రాణబిక్ష పెట్టండంటూ రోధిస్తుంది. కట్టుకున్న భర్త చనిపోయాడు. వయస్సైయిపోయిన తల్లికి ఎదిగోచ్చిన కొడుకు అండగా ఉంటాడనుకుంటే వైద్యం లేనిదే కొడుకు బ్రతకటం కష్టమేనని తెలిసి మనోవేదనతో కృంగిపోతున్న తల్లి ఆర్తనాదాలు. షుగర్, బీపీ వంటి దీర్ఘకాలిక వ్యాధులతో తన పరిస్థితే ఆగమ్య గోచరంగా ఉంటే కొడుకు కుటుంబ ఏమైపోతుందోనని ఆయుష్ ను కూడగట్టుకొని జీవిస్తుంది. ఎటుచూసినా ఆర్థిక సంక్షోభమే. ఆ కుటుంబానికి దాతల సహాయం అవసరం. అటువంటి దీనస్థితిలో శాంతినగర్ కు చెందిన మాతిపోగు రవి (32) కుటుంబం. రవికి భార్య సరస్వతి ,ఇద్దరు పిల్లలు కుమార్తె సుస్మిత(12), కుమారుడు విశ్వంత్ (09) వీరితోపాటు తన తల్లి మరియమ్మ(60) తనపై ఆధారపడిన కుటుంబం. తాపీ, రైస్ మిల్లుల్లో పని చేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. గత కొద్ది కాలంగా అనారోగ్యానికి గురవుతుండడంతో పట్టణంలోని ఓ ప్రైవేటు వైద్యశాలలో వైద్యం చేయించుకోగా తక్షణమే ఖమ్మం వైద్యశాలకు వెళ్ళమని చెప్పడంతో అక్కడ వైద్యులు పరీక్షలు చేసి రెండు కిడ్నీలు పాడైపోయాయని డయాలసిస్ చేస్తేనే బ్రతుకుతాడని లేకపోతే కష్టమేనని తేల్చిచెప్పడంతో తన శాయశక్తుల వడ్డీలకు మూడు లక్షలకు పైగా తెచ్చి తన భర్తను బ్రతికించుకునే ప్రయత్నం చేసింది. 15 రోజుల పాటు హాస్పటల్లో ఉండి చేయించి చివరకు తన వద్ద డబ్బులు లేకపోవడంతో ఇంటికి తీసుకురావడం జరిగింది. తనకు తెలిసిన వారి సమాచారంతో తిరువూరు ప్రభుత్వ వైద్యశాలలో డయాలసిస్ చేస్తున్నానని కానీ రెండు రోజులకు ఒకసారి డయాలసిస్ చేయాలి. ఒకవైపు అనారోగ్యంతో ఉన్న తన అత్తను చూసుకుంటూ, మరోవైపు పిల్లలను చక్కదిద్దుకుంటూ, భర్త వైద్యం కోసం వెళ్లాల్సిరావడంతో ఇంట్లో తింటానికి తిండి కూడా లేక ఆటోలకు చార్జీలు లేక నరకం అనుభవిస్తున్నానని వాపోయింది. వైద్యం చేయించకపోతే తన భర్త ఏమైపోతాడోనని భయబ్రాంతులకు గురై చేతకాని దీనస్థితిలో నా భర్తకు ప్రాణబిక్ష పెట్టండి, నా కుటుంబాన్ని ఆదుకోండంటూ ఆర్థిక సహాయం కోసం ఎదురుచూస్తుంది. ఇంతటి క్లిష్ట పరిస్థితిలో ఉన్న మాతిపోగు రవి కుటుంబాన్ని మానవత్వంతో ఆదుకోవాలని దాతలను ఆశ్రయిస్తుంది. ఎవరైనా దాతలు ఉంటే సహకరించాలని కోరుకుందాం...

# కూసుమంచి ఎంపీటీసీకి చిన్నారుల పుట్టినరోజు శుభాకాంక్షలు



**కూసుమంచి, జూలై 17 ( మనం న్యూస్ ) :** కూసుమంచి ఎంపీటీసీ మాదాసు ఉపేందర్ కి , కూసుమంచి గ్రామంలో గల చిన్నారులు కేకు కట్ చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు, తమ నివాసంలో పిల్లలతో కలిసి కేక్ కట్ చేయించి పిల్లలతో పుట్టినరోజు వేడుకలు జరుపుకున్నరూ. మన పెద్దాయన మాట్లాడుతూ, పిల్లలతో పుట్టినరోజు జరుపుకోవడం నా మనసుకు ఎంతో సంతోషాన్ని ఇస్తుంది అని ఆనందం వ్యక్తం చేశారు.

పిల్లలు హ్యాపీ బర్త్డే టూ యు అంకుల్ అంటూ, మా కోసం పండ్లు, కేకు తెచ్చి మాకు పంచి పెట్టడం మాకు చాలా ఆనందంగా ఉంది అంకుల్, మీరు ఎప్పుడూ బాగుండాలి అని కేరింతలు వేశారు...

# 24 గంటలు విద్యుత్ అవసరమని రైతుల తీర్మానం



**సత్తుపల్లి టౌన్, జులై 17 ( మనం న్యూస్ ) :** రైతులకు 24 గంటల ఉచిత కరెంటు అనవసరమన్న టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ రైతు వ్యతిరేక విధానాలను ఎండగడుతూ పది రోజుల పాటు ప్రజాక్షేత్రంలో కాంగ్రెస్ తీరును ఎండగట్టాలని రైతన్నలకు బి.ఆర్.యస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ ఇచ్చిన పిలుపు మేరకు ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ఆధ్వర్యంలో రైతులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు వేంసూరు మండలంలోని అమ్మపాలెం గ్రామ రైతు వేదిక వద్ద నుండి వెంకటాపురం గ్రామ రైతు వేదిక వరకు వందలాది ట్రాకర్ల ర్యాలీ నిర్వహించారు. వెంకటాపురం రైతు వేదిక వద్ద 'రైతు సమావేశాన్ని ఏర్పాటు చేసి రైతు తీర్మానాన్ని చేసారు.

# నేడు టిడిపి ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ కార్యవర్గ ప్రమాణస్వీకారం



**మధిర,జూలై17(మనం న్యూస్):** నేడు మధ్యాహ్నం 3 గంటలకు నూతనంగా ఎంపిక కాబడిన ఖమ్మం జిల్లా పార్లమెంట్ కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవం మరియు జనరల్ బాడీ సమావేశం ఖమ్మం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ టీడీపీ అధ్యక్షులు డాక్టర్ వాసిరెడ్డి రామనాధం అధ్యక్షతన జరుగును. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర పార్టీ అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ,పోలిట్ బ్యూరో సభ్యులు రావుల చంద్రేఖరరెడ్డి ,బక్కని నరసింహులు , అరవింద్ కుమార్ గౌడ్ , కేంద్ర పార్టీ క్రమశిక్షణ కమిటీ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జక్కిలి ఐలయ్య తదితరులు పాల్గొనెదరు మరియు అతిథులుగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కూరపాటి వెంకటేశ్వర్లు, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కనగాల సాంబశివరావు, రాష్ట్ర రైతుసంఘం అధ్యక్షులు కాపా కృష్ణమోహన్ ,రాష్ట్ర కార్యదర్శి నాగండ్ల మురళి ,అశ్వరావుపేట ఇంచార్జ్ కట్రం స్వామి దొర, కొత్తగూడెం ఇంచార్జ్ కనుకుంట్ల కుమార్ తదితరులు రానున్నా ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఖమ్మం జిల్లా నూతన కమిటీ సభులు జిల్లా నాయకులు మండల అధ్యక్ష కార్యదర్శులు టీడీపీ అనుబంధ కమిటీల నాయకులు, కార్యకర్తలు,టీడీపీ కుటుంబ సభ్యులు అభిమానులు తప్పక అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని డాక్టర్ వాసిరెడ్డి రామనాధం కోరారు.

# పలువురిని పరామర్శించిన కొండూరు సుధాకర్



**త్తుపల్లి టౌన్, జులై 17 ( మనం న్యూస్ ) :** సత్తుపల్లి మండలం తుంబూరు గ్రామానికి చెందిన కర్లపూడి రామారావు, మనేని రాంబాబు, కూసంపూడి మాధవరావుని పరామర్శించి, బోడె గోపయ్య భౌతికకాయానికి నివాళు లర్పించిన పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి బలపరిచిన కాంగ్రెస్ నాయకులు కొండూరు సుధాకర్, మందపాటి ముత్తా రెడ్డి , ఉడతనేని అప్పారావు ,పూర్ణ చంద్ర రెడ్డి, వినయ్ బాబు, నాని ,బొందలపాటి శ్రీనివాసరావు, దేవరపల్లి సత్యనారాయణ, చీకటి చిటియ, ఉండవల్లి రాజా, దేవరపల్లి సుధీర్, మక్కంటి రాంబాబు, మండల పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# దుండగుల దాడిపై విచారణ

## నిందితులను త్వరలోనే గుర్తిస్తాం : ఎస్ఐ వరాల శ్రీనివాస్



**తిరుమలాయపాలెం, జూలై 17 (మనం న్యూస్) :** తిరుమలాయపాలెం మండలంలో ఓ ఛానల్ ఓ పత్రికల్లో పని చేస్తున్న దమ్మాయిగూడెం గ్రామానికి చెందిన బోడోపట్ల సతీష్ ఇంట్లో ఆదివారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ఇంట్లో ప్రవేశించి కారు అద్దాలు ఇంట్లో సామాన్లు ధ్వంసం చేసిన సంఘటనపై విచారణ జరిపి దుండగులపై చర్యలు తీసుకుంటామని ఎస్ఐ వరాల శ్రీనివాస్ పేర్కొన్నారు. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు ఆయన ఇంటిని పరిశీలించారు. దాడి జరిగిన సంఘటనను ఆయన అడిగి తెలుసుకున్నారు. నిందితులు ఎవరైనా కఠినంగా శిక్షిస్తామని, నిందితులను త్వరలోనే గుర్తిస్తామని తెలిపారు రిపోర్టర్ సతీష్ కు పలు పార్టీ నాయకులు తోటి పత్రిక విలేకరులు అండగా నిలిచారు.

# గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి: జేఏసీ

## గ్రామపంచాయతీ కార్మికులు మధిరలో భారీ ర్యాలీ - భట్టి విక్రమార్కకు వినతి

**మధిర,జూలై17(మనం న్యూస్):** గ్రామపంచాయతీ కార్మిక సమస్యలను వెంటనే పరిష్కరించాలని మధిర నియోజకవర్గం లోని గ్రామపంచాయతీ కార్మికులు మధిరలో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం సమస్యలతో కూడిన వింత పత్రాన్ని స్థానిక ఎమ్మెల్యే మల్లు భట్టి విక్రమార్కకు అందించారు. ఈ సందర్భంగా జేఏసీ రాష్ట్ర గ్రామపంచాయతీ కమిటీ చైర్మన్ పాలడుగు భాస్కర్, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి తోట రామాంజనేయులు సిఐటియు జిల్లా అధ్యక్షులు విష్ణువర్ధన్, ఐఎఫ్టి జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాస్, మాట్లాడుతూ తెలంగాణ గ్రామ పంచాయతీ సిబ్బందినందర్నీ పర్మినెంట్ చేయాలని, పంచాయతీ కార్మికులకు జీవో నెంబర్ 60 ప్రకారం మున్సిపల్ కార్మికలవలె కేటగిరీల వారీగా వేతనాలు రూ. 15,600/- లు, రూ. 19,500/- లు, రూ.22,750/- లుగా పెంచాలని, మల్టీపర్పస్ వర్కర్ విధానం రద్దు చేయాలని, కారోబార్, బిల్ కలెక్టర్లను సహాయ కార్యదర్శులుగా నియమించాలని, పెండింగ్ బిల్లులు తక్షణమే చెల్లించాలని, ఇతర సమస్యలు పరిష్కరించాలని



డిమాండ్ చేశారు. సమ్మెను విచ్చిన్నం చేయడానికి చర్యలకు పూనుకుంటుందని, వెంటనే కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ మండల కన్వీనర్లు, గ్రామపంచాయతీ కన్వీనర్లు, గ్రామపంచాయతీ కార్మికులు,వివిధ ప్రజాసంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అద్దె బస్సు డ్రైవర్ల పోరాటం విజయవంతం

## సిఐటియు పోరాట ఫలితంగా మూడు వేల రూపాయలు పెంపు

**భద్రాద్రి కొత్తగూడెం జూలై 17 (మనంప్రతినిధి) :** అద్దె బస్సు డ్రైవర్లు హెల్పర్ల సమస్యలు పరిష్కారం చేయాలని గత నాలుగు నెలలుగా దశల వారిగా పోరాటం చేసి, అద్దె బస్సు యజమానులు స్పందన సరిగా లేకపోవడం వల్ల డ్రైవర్ల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న యాజమాన్యలకు వ్యతిరేకంగా హైర్ బస్సు డ్రైవర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో సమ్మె నిర్వహించాలని డ్రైవర్ల అందరూ ఒక్కతాటి పైన ఉండాలని నిర్ణయం చేసుకొని జూలై 15 నుండి సమ్మె చేయాలని పిలుపునివ్వడం జరిగింది . ఈ సందర్భంగా బస్సు యజమానులు డ్రైవర్లకు జీతాలు పెంచాలని తదితర డిమాండ్ల సాధనకై 15, 16 తేదీల్లో కొత్తగూడెం డిపోలో 32 అద్దె బస్సులకు గాను 70 మంది బస్సు డ్రైవర్లు సమ్మె చేయడం జరిగింది. రెండు రోజుల పాటు బస్సులు ఆగిపోయి డిపో కు పరిమిత మయ్యాయని తెలిపారు. సమ్మె ఉధృతం అవుతున్న సమయంలో దిగి వచ్చిన బస్సు యజమానులు చర్చలు చేద్దామని, అద్దె బస్సు సంఘ నాయకులను, సిఐటియు పిలిపించి ఆదివారం రాత్రి 9:30 గంటలకు చర్చలు జరిపి జీతాలు పెంచుతామని, ఇప్పుడు ఇస్తున్న జీతాల కంటే ప్రతి డ్రైవర్ కి అదనంగా మూడు వేల రూపాయలు పెంచేందుకు నిర్ణయించడం జరిగింది. అనంతరం సిఐటియు నాయకులు ఒప్పంద పత్రంపై సంతకాలు చేశారు. అనంతరం సమ్మె విజయవంతం చేసిన బస్సు



డ్రైవర్లకు జీతాలు పెంచిన యజమానులకు సిఐటియు తరఫున ప్రత్యేక అభినందనలు తెలపడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు భూక్యా రమేష్ మాట్లాడుతూ కార్మికుల సమస్యలు పరిష్కారం కావాలంటే, కనీస వేతనాలు అమలు చేయాలంటే ,కార్మిక వర్గమంతా ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఉద్యమాల ఫలితంగానే జీతాలు పెరుగుతాయని మన ఈ పోరాటమే ఉదాహరణగా నిలిచిందని పేర్కొన్నారు. పోరాటం ఫలితంగా ప్రతి డ్రైవర్ కి నెలకు 3000 రూపాయలు అదనంగా ఇస్తామని ఒప్పందం చేసుకొనే విధంగా సహకరించిన యజమానులకు అభినందనలు తెలియజేశారు. భవిష్యత్తులో పోరాటాలు కొనసాగించే విధంగా కార్మిక వర్గం ఐక్యంగా ముందుకు సాగాలని వారు అన్నారు.

# అటవీ హక్కుల చట్టానికి లోబడే పోడు సాగుదారులకు పట్టాలివ్వాలి

### 1/70 చట్టాన్ని కట్టుదిట్టంగా అమలు చేయాలి : ప్రజాపంథా రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు

**ఇల్లందు జూలై 17 (మనం న్యూస్):** ఇల్లందు సిపిఐ ఎంఎల్ కార్యాలయం ఎల్లన్న విజ్ఞాన భవన్లో సోమవారం సిపిఐ ఎమ్మెల్ ప్రజాపంథా రాష్ట్ర నాయకులు గుమ్మడి నరసయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా నాయకురాలు చంద్ర అరుణక్క, సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా నాయకులు పోటు రంగారావు, పాల్గొని మాట్లాడుతూపోడు సాగుదారులైనా ఆదివాసీలకు, ఇతర పేద అటవీ నివాసులకు పట్టాలిస్తామని తెలంగాణ ప్రభుత్వం పోడు సాగుదారుల నుండి అప్లికేషన్స్ ( దరఖాస్తులను) స్వీకరించింది. తెలంగాణలో 11 లక్షల 50 వేల ఎకరాలకు పట్టాలిస్తామని ముఖ్యమంత్రి అసెంబ్లీలో ప్రకటించి నమ్మబలికాడు. నేడు 4 లక్షల ఎకరాలకే పరిమితం చేసింది. ఇందులో కూడా అనేక అవకతవకలకు పాల్పడుతుందన్నారు. జరుగుతున్న అవినీతి, 8 లక్షల ఎకరాలకు పట్టాలు రాని సమస్యను పక్కదారి పట్టించుటకు పట్టాల పంపిణీ ప్రక్రియను అస్తవ్యస్తం చేశారని, అసలు సమస్య నుండి పేదలను పక్కదారి పట్టించుటకు “నాన్ గిరిజన పేదలను” పట్టాల పేరుతో బి ఆర్ ఎస్ నాయకులు ప్రజలను రెచ్చగొడుతున్నారని అన్నారు. నాన్ గిరిజనులందరికి పట్టాహక్కులు కల్పించాలని చేసే ఆందోళనలు చట్టబద్ధమైనవి కావన్నారు..ఆదివాసీలు - నాన్ గిరిజనుల మధ్య పట్టాల పేరుతో చిచ్చుపెట్టే కుట్రలను తిప్పి కొట్టాలన్నారు. ఆదివాసీల చట్టాల మార్పుకోసం (సవరణకు) జరిగే కుట్రలను మా పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుంది. ఆదివాసీల పక్షాన దృఢంగా




నిలబడుతుందని స్పష్టం చేస్తున్నామన్నారు. అటవీ సంరక్షణ నియమాలు-2022 పేరుతో ఆదివాసి చట్టాలకు సవరణలు తెచ్చుటకు కేంద్ర ప్రభుత్వం కుట్రలు చేస్తున్నది. ఈ సవరణలు అమలులోకి వస్తే కార్పొరేట్ కంపెనీలు అడవిలోకి యదేచ్ఛగా ప్రవేశిస్తాయి. అడవిలోని భూములు, ఖనిజాలు, నీళ్లు ఇతర అటవీ సంపదలను దోపిడీ చేస్తారు.ఆదివాసీలతో నాన్ గిరిజన పేదలు వివాద పడడం వలన ఆదివాసేతర పేదలకు కూడా నష్టం జరుగుతుంది. ఆదివాసీలు ఆదివాసీయేతర పేదలు ఐక్యంగా ఆదివాసి చట్టాల అమలుకై ఉద్యమించాలి. పాలకులు, కార్పొరేట్ సంస్థలు కలిసి చేస్తున్న కుట్రలను తిప్పికొట్టాలని పిలుపునిస్తున్నాం. అదేవిధంగా రాబోయే ఎన్నికల్లో బూర్జువా పార్టీలతో కాకుండా ముఖ్యంగా కాంగ్రెస్ బిజెపి టిఆర్ఎస్ పార్టీలతో పొత్తు లేనటువంటి విప్లవ పార్టీలతో కలిసి పోటీ చేయడానికి కూడా సిద్ధంగా ఉన్నామని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో రాయల చంద్రశేఖర్ చిన్న చంద్రన్న చర్చల రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు....

# ఆరోగ్య హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత హెల్త్ క్యాంప్

**కల్లూరు, జులై17(మనం న్యూస్):** మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో శాంతినగర్ కమ్యూనిటీ హాల్ నందు ఆరోగ్య హాస్పిటల్ కల్లూరు వారిచే ఉచిత హెల్త్ క్యాంప్ ను నిర్వహించారు. ఈ హెల్త్ క్యాంపుకు అనూహ్య స్పందన లభించింది. ఈ సందర్భంగా ఆరోగ్య హాస్పిటల్ మేనేజ్మెంట్ వారు మాట్లాడుతూ ఈ



హెల్త్ క్యాంపులో సుమారు 80 మంది వైద్య పరీక్షలు చేయించుకున్నారని, 15 మంది థైరాయిడ్ టెస్టులు, 50 మంది షుగర్ టెస్ట్ లు చేయించుకున్నారని తెలిపారు. ఈ హెల్త్ క్యాంపులో వైద్య పరీక్షలు , ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఇస్సాక్, ఆరోగ్య హాస్పిటల్ మేనేజ్మెంట్ మానుకొండ కిరణ్ కుమార్, జానీ,ల్యాబ్ టెక్నిషన్ ప్రశాంత్,ప్రజాప్రతినిధులు కొండూరు కిరణ్ కుమార్(ఎంపీటీసీ సభ్యులు), కొత్తపల్లి వెంకటేశ్వర్లు (వార్డు సభ్యులు), శాంతినగర్ పెద్దలు మోదుగు రమేష్,మాతిపోగు లక్ష్మణ్,ఖమ్మంపాటి ప్రకాష్, హాస్పటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ బియ్యం పట్టివేత

**ఏన్కూరు, జూలై 17(మనం న్యూస్):** అక్రమంగా ఆంధ్ర తరలిస్తున్న 20 క్వింటాల రేషన్ బియ్యాన్ని ఏన్కూరు పోలీసులు పట్టుకున్నారు. సోమవారం ఏన్కూరులో వాహనాల తనిఖీల్లో భాగంగా అశోక్ లేలాండ్ ట్రాలీలో తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని పట్టుకున్నారు. మండల పరిధిలోని కేసుపల్లి గ్రామానికి చెందిన పగడాల నరేష్, భూక్య వీరభద్రరావు లను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ రవి, సిబ్బంది కొండయ్య, శ్రీను, రవి, నరేష్ పాల్గొన్నారు.




# చిలుకూరు వీఆర్ఏకు బిఆర్ఎస్ నాయకుల నివాళి

**మధిర,జూలై17(మనం న్యూస్)** :మండల పరిధిలోని చిలుకూరు గ్రామంలో వీఆర్ఏ కిష్ట వెంకటేశ్వరరావు అనారోగ్యంతో మృతి చెందారు. వారి మృతదేహానికి సోమవారం మధిర మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చిత్తార్ నాగేశ్వరరావు, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ రంగిశెట్టి కోటేశ్వరరావు, మండల కార్యదర్శి బొగ్గుల భాస్కర్ రెడ్డి, యూత్ నియోజకవర్గ కన్వీనర్ కోన నరేందర్ రెడ్డి, ఎస్టీ సెల్ నాయకులు కృష్ణ, చిలుకూరు మాజీ సర్పంచి నిడమానూరు జయమ్మ, నాయకులు సవరం వెంకటేశ్వర్లు, బొగ్గులు వీరారెడ్డి తదితరులు వీఆర్ఏ మృతదేహానికి నివాళులర్పించి శ్రద్ధాంజలి ఘటించారు.



# ఐఐటీ ర్యాంక్ సాధించిన చిన్నారులకు ఘన సన్మానం

**సత్తుపల్లి జూలై 17(మనం న్యూస్):** సత్తుపల్లి పట్టణానికి చెందిన నక్క రాజేశ్వరరావు,రాణి కుమారి వారి కుమార్తె మహతి,ఐఐటీలో రిజర్వేషన్ ర్యాంక్ 31 కాగా ఆల్ ఇండియా ర్యాంక్, 1796... దక్కించుకోవడంతో మరో విద్యార్థి బుర్రి వినోద్ సుజాతల కుమార్తె,గేహని చెల్వి, రిజర్వేషన్ ర్యాంక్. 57. ఆల్ ఇండియా ఐఐటి ర్యాంక్. 2924. సంపాదించుకోగా వీరి ఇరువురికి ఐఐటీ బాంబే లో సీటు సంపాదించుకున్నారు. ఈ సందర్భంగా సత్తుపల్లి దళిత ఐక్యవేదిక నాయకులు వారిని పుష్పగుచ్చం ఇచ్చిశాలువాలతో ఘనంగా సత్కరించారు, ఈ సందర్భంగా దళిత నాయకులు మాట్లాడుతూ, ఇంత మంచి ర్యాంకు సంపాదించిన ఆణిముత్యాలు మన సత్తుపల్లిలో ఉండటం అదృష్టం అని, ఇంకా ఎంతో ఉన్నతమైన శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో లలిత నాయకులు మల్లికార్జున రావు ,వెంకటేశ్వరరావు, సుదర్శన్ రావు, డేవిడ్, రత్తయ్య ,నరసింహారావు, నాగేశ్వరరావు, రామారావు, తదితరులు పాల్గొన్నారు,...



# లైసెన్స్ కలిగి ఉండటం

**(మొదటి పేజీ తరువాయి) :** అనేక సందర్భాల్లో మరణించిన ఘటనల్లో ఇన్సూరెన్స్ క్లైమ్ కాక తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని అన్నారు. లైసెన్స్ పొందాలంటే చాలా సమయం వేచి ఉండాలనే కారణంతో చాలా మంది తీసుకోవడానికి నిర్లక్ష్యం చేస్తున్నారని, ఇలా అనేక మంది వివిధ ఘటనలలో అనుకొని ప్రమాదాల్లో తమ ప్రాణాలను పోగొట్టుకున్నారని పేర్కొన్నారు. అలాంటి వారి కోసమే డ్రైవింగ్ లో పలు సూచనలు, సురక్షిత డ్రైవింగ్ కోసం లైసెన్స్ తీసుకుని సురక్షితంగా ఉండాలని సూచించారు. ఇప్పటి వరకు తాను చేసిన అనేక కార్యక్రమాల్లో యువకులకు డ్రైవింగ్ లైసెన్స్ ఇవ్వగలగటం చాలా సంతృప్తిని ఇచ్చిందన్నారు. కార్యక్రమంలో మేయర్ పునుకొల్లు నీరజ, ఆర్టిఓ కిషన్ రావు, జిల్లా ఆర్టిఏ మెంబర్ వల్లభనేని రామారావు, సుడా చైర్మన్ విజయ్ కుమార్, ఎంవిఐ వరప్రసాద్, కార్పొరేటర్లు దండా జ్యోతి రెడ్డి, పసుమర్తి రాం మోహన్, బత్తుల మురళి, తన్నీరు శోబారాణి, షకీన, రమాదేవి తదితరులు ఉన్నారు.